# విషయసూచిక


| | |
|---|---|
| [illegible] | 1 |
| దొమ్మ లక్షణము | 2 |
| రక్ష | 3 |
| చలిదొమ్మ | 4 |
| పాలదొమ్మకు చికిత్స | 5 |
| పాఱుటకు చికిత్స | 6 |
| అజీర్ణ చికిత్స | 7 |
| విరేచనములకు | 8 |
| పాలకొలనుకు చికిత్స | 9 |
| నెరిడలు | 10 |
| చికిత్స | 11 |
| మఱియొకటి | 12 |
| ఇంకొకటి | 13 |
| రక్ష | 14 |
| నిధానము తెలియని చికిత్స | 15 |
| నల్లమునురు | 16 |
| వేఱొక చికిత్స | 17 |
| మఱొక చికిత్స | 18 |
| నరగడ చికిత్స | 19 |
| మలిమిడి చికిత్స | 20 |
| మఱియొక చికిత్స | 21 |
| అరవట్లలకు రక్షలువేయు స్థానములు | 22 |
| రొమ్ముపట్టుకు చికిత్స | 23 |
| బొట్టెటికెలక్షణము | 24 |
| ఇందులకు చికిత్స | 25 |
| కడుపునొప్పి | 26 |
| [illegible] | 27 |
| [illegible] | 28 |
| ఇరువాయి చికిత్స | 29 |
| ఇందుకు విరుగుడు | 30 |
| వాతరోగము చికిత్స | 31 |
| రొమ్ముదగ్గుకు చికిత్స | 32 |
| ఇంకొకపద్ధతి | 33 |
| ఇంకొంతరహోవాతము | 34 |
| జంబుకవాతలక్షణము | 35 |
| ఇందులకు చికిత్స | 36 |
| తీటలకు | 37 |
| తలలోని తీటకు | 38 |
| అంగిటి ముండ్లకు చికిత్స | 39 |
| ముకుబంతికి చికిత్స | 40 |
| వగర్పునకు చికిత్స | 41 |
| గుండెవగర్పునకు చికిత్స | 42 |
| పురుగువట్టిన పుండ్లుమానుటకు | 43 |
| పుండుతొలగుటకు చికిత్స | 44 |
| ఈచకాలికి చికిత్స | 45 |
| కాలువిఱిగినందుకు చికిత్స | 46 |
| పోటుపోవనిచో | 47 |
| మూపిపోవుటకు | 48 |
| ఇంకొకమాదిరి | 49 |
| దున్నకట్ట బలహీనమైన పశువులకు | 50 |
| పొట్ల దూడలకు | 51 |
| పుప్పివంటికి | 52 |

పొదుగు పుచ్చిపందులకు 53
పుండ్లు మానుటకు 54
వగర్పునకు 55
ఇందులకు చికిత్స 56
వగర్పునకు 57
తేలు కరచిన చికిత్స 58
మఱియొక చికిత్స 59
పాముకాటు లక్షణము 60
ఇందులకు చికిత్స 61
మఱియొక చికిత్స 62
పేరు తెలియని తెగుళ్ళకు చికిత్స 63
తైలము తలకెక్కువ తెనన్నచో 64
చెవులలో పురుగులు లేచిన 65
అన్ని విధములైన రోగములకు 66
శరీరము కాలినచో 67
కణుతుల లక్షణము 68
మరణించిన దూడ బయట పడుటకు 69
నరము తెగిన పశువులకు చికిత్స 70
కాలుకుంటునకు చికిత్స 71
గాలితగులకుండుటకు 72
మెత్తకాలునకు చికిత్స 73
కురుమలక్షణము 74
ఇందులకు చికిత్స 75
ఇంకొక చికిత్స 76
చండికాలికి చికిత్స 77
మణుపుకాలికి 78
సాధారణ రోగములకు 79
కాల తెవులు చికిత్స 80
ఈడుపులి చికిత్స 81
కల్లవాపు 82
చికిత్స 83
చికిత్స 84
మావి నిలుచుటకు 85
మఱియొకటి 86
ఆవిరికి చికిత్స 87
నిలువుకండ్ల చికిత్స 88
గువ్వ తెవులు 89
కామెర్లకు చికిత్స 90
నీరు కారు కండ్లకు 91
ఇంకొక పద్ధతి 92
ఇంకొక పద్ధతి 93
నెలతక్కువ దూడలు 94
నెలతక్కువ దూడలు 95
పాలుచేపుటకు 96
మావిని తినిన పశువు 97
చేపుటకు 98
దూడను మరచిన 99
పాలిచ్చుటకు 100
చేపుటకు 101
మావి నిలుచుటకు 102
దూడ మరుగకున్న 103
చేపని పశువులకు 104
మందు పెట్టెడి విధము 105
దృష్టిదోషమునకు 106
వేగమె యీనజాలకున్న 107
దురదకు 108
గజ్జికి 109
దగ్గుకు చికిత్స 110

బెరుగు గంజియూకుఁ । బెన్నేరు దుంపయు
వరకఁ దెవ్పులు మాను । నాత్మఁణంబ ॥ ౧౫

తా॥ దూడలు మితిలేకుండ పాలుఁద్రావి యవి యరుగకున్న స్థితిలో పచ్చి గంజాయూకుఁ బె... లయునూరిఅందులోఁబెన్నేరు దుంపఁగూడ గలిపి బాగుగా నూరించి తినిపించుచోఁ జక్కఁబడును.

8 విరేచనములకు

కం॥ పలుమరు బారెడు లేగకు
సలలితముగఁ ద్రికటుకంబు । జల్లను బెట్టన్
దలఁగకఁ బారుట మానును
నిలలోపల నిట్టివైద్య । మేర్పడి యుండెన్ ॥ ౧౬

తా॥ విస్తారము బాతెడి లేగకు, శొంఠి, పిప్పలి, మిరియాలు, వీని చూర్ణమును జల్లతోఁ గలిపి పెట్టిన నయమగునని లోకప్రసిద్ధి.

9 పాలకొలకు జికిత్స.

గీ॥ పాలకొలకు గాఁ..ఁ । బలుమారుఁ బాతిన
బరుల బడగాక । బరగ నిముడు
వెన్న తోడ బసుపు । వెల్లకొట్టులు వెట్ట
దెవులుమాని వేగఁ । దెలివిఁ బొందు ॥ ౧౭

తా॥ పాలకుఁ బాలు పాతేడి లేగలకు బతిరెయెముక వైపులపండ్ల యొద్ద రతు వేసి, పసుపును, తెల్లకొట్టులను వెన్నలోఁ గలిపి తినిపించిన నీరోగము హరించును.

ఆ॥ పాలు మిగుల గుడిచి । పాతి చిక్కిన లేగ
పెరుగు గంజయూకు । బిసికి బెట్టు
మేడునాళ్లు దంగె । డిగురుఁ బెరుగు పెట్ట
పారుటెల్ల మాని । బ్రతుకు క్రొవ్వు ॥ ౧౮

తా॥ మితిలేని పాలుంద్రావి జీర్ణముగాక బాధపడెడి లేగలకుఁ బెరుగులో గంజాయూకుఁ బిసికి పెట్టినను లేక తంగేడాకు చిగుళ్ళు మేడు పూటలు వుడికించి పెట్టినను బాగుపడును.

10 నెరిడలు.

కం॥ నెరిడలు పుట్టిన పసరము
నెఱ వెఱిగిను మేతలుడిగి । నీరుదొలంగున్

గల్లును మోదుగ పూవును
కల్లవడక బెట్టరోగ । గతులఁ బాయున్ ॥ ౧౬

తా॥ నల్లబడి తెల్లదింటే హీనపడక యా నున్నటిదియు, మేత దిన కుండ నున్నట్టియు, పశువులకు కల్లువంటు మోదుగపూవును నూరి తిని పించిన రోగములు పోవును.

## 17 వేఱోక చికిత్స

కం॥ దిరిసెనచెక్క రసంబును
పరమూత్రను మూసిచేసి । నవదివసంబుల్
బరిపాటిఁ బెట్టితేనియు
మఱిపుట్టదు నల్ల తెగులు । మానుగ బశులన్ ॥ ౧౭

తా॥ మనుజుని మూత్రమందు దిరిసెన చెక్క రసమును కలిపి తొమ్మిది దినములు వరుసగా దినము 1 కి మానెడు త్రాగించిన నల్ల తెగులు పూర్తిగా హరించును.

## 18 మఱియొక చికిత్స

గీ॥ వెదురు, నేలవేము । వెలయంగ నల్లేరు
నడ్డసరము పెద్ద యానపిండి
గుముడు పండ్లనూర్చి । కోర్కెతోఁ గలితోడ
నలరఁ బెట్టమాను । నల్లతెవులు ॥ ౧౮

తా॥ వెదురు, నేలవేము, నల్లేరు, అడ్డసరము, పెద్ద ఆవాలపిండి, గుమ్ముడుపండ్లు, వీనిని కలికో నూరి తినిపించినను నల్లతెవులు మానును.

## 19 నరగడ చికిత్స

కం॥ కల్లుప్పు, నానపిండియు,
వెల్లుల్లి బడేను తిథులు । విడుపక బెట్టన్
జల్లను దినమును గొట్టెదు
తెల్లముగా నరగడంబు । తీరును బశులన్ ॥ ౧౯

తా॥ కల్లుప్పు, ఆవపిండి, వెల్లుల్లి, యీ మూటిని మజ్జిగలో గలిపి గొట్టము సహాయమున 15 దినములు పెట్టిన నరగడ రోగము పోగలదు.

## 20 మలిమిడి చికిత్స

కం॥ మలిమిడికి జిత్రమూలము,
పెంచక ఆముదము గల్పి । పెట్టుదు రిట్లన్,

మలిమిడి ద్రికటుకముతో
బొలుపుగ ద్రావిడంగ ద్రాత । పుండును మానున్ ॥ ౨౯

తా॥ చిత్రమూలము ఆనాగములో గలిపి తినిపించడమే కాక పుండుమీద శొంఠి, పిప్పలి, మిరియాలు నూరి వుడికించి రాచిన మలిమిడిరోగము పోవును.

### 21 మరియొక చికిత్స

కం॥ మలిమిడికి గెంటెసేనియు
జెలిమిడి దుష్టపుల వేళ్ళు । చెండియు నీరం
గలివెచ్చ జేసి పెట్టిన
బొలుపుగ నాకుంటిదీరి । పోవుంబసికిన్ ॥ ౩౦

తా॥ ఈవ్యాధిచే గాళ్లు పుండ్లుపడి కుంటునప్పుడు దుష్టపాకు వేళ్ళరసము వెచ్చజేసి కడుగుటతో పెట్టిన కుంటుతనము మానును.

### 22 అరపిట్టులకు రక్షలువేయు స్థానములు.

కం॥ ముక్కుకొన, తోక తుదయును,
నక్కజముగ దాపుడుగొల్చి । యదిసగము గొల్చి
టక్కున చూచిన యెద్దుకు
నక్కజముగలట్టు పట్టు । నప్పుడె మానునున్ ॥ ౩౧

తా॥ పశువులయొక్క ముక్కుకొన మొదలు తోకచివర కెంత పొడవుండునో అంతతొపుడు గొల్చి అందు సగము దూరము ముక్కు దగ్గరనుండి రక్ష వేసినచో అరుపిట్టు శాంతించును.

### 13 రొమ్ముపట్టుటకు చికిత్స

గీ॥ రొమ్ము పట్టి పసికి । రుజమాల్ప దలతెని
గోరి తెలిక పిండి । కొట్టెజేసి
పాలు కలిపి పెట్టి । పండ్రెండు దినములు
వేపు బెట్టనద్దు । రూపువచ్చు ॥ ౩౨

తా॥ రొంపవలన బాధపడు పశువునకు దెలకపిండిని పాలతో కలిపి గొట్టముతో పెట్టినచో 12 దినములలో తగ్గును.

### 24 బాడ్డతికె లక్షణము

కం॥ తొడుపడు లేచు బలుమలు
నిట్టిలపడి చూచికాళ్ళు । సీల్గుచునుండున్

ప్రాతకొత్త వుండైనను । ఖ్యాతితోడ
పుప్పివుండు మానునుగేదే । పురుగుతోడ ॥ ౧౪

తా॥ పుప్పివంటికి పారిజాతపుఆకు, ఉప్పు, మిరియము గుమ్మడిపాలతో కలిపిగాని లేక గాడిదగడ్డపాగాకు, మిరియము, సైంధవలవణము, కలిపిగాని క్రొత్తసున్నము ఆముదము కలిపిగాని కరిదూపము, ఆనపాకు రాతిసున్నము, పొట్టనూగు, పొగాకు మెదిపికానిపంటిపై బెట్టినమానును.

౫౩ పొడుగు పుచ్చిసందులకు

గీ॥ పితికె యావు పొదుగు । పుచ్చిన త్వరితము
సూర్యరశ్మిపాలు । జూచి చల్లు
ఉత్తరేణియాకు । వెల్లుల్లి మెత్తగా
నూరి జలధి యుప్పు । మేరమీర ॥ ౧౫

తా॥ జిల్లేడుపాలుగాని, యుత్తరేణియాకుగాని వెల్లుల్లి ఉప్పు నూరిగాని రాచేది.

54 పుళ్లు మానుటకు

కం॥ కాకులు పొడవక యుండిన
మాకొని యుండంగనీగ । ముసరక యుండన్
నాకక యుండగ వేగమె
చేకొని యురయరిగ పుండు । శీఘ్రమె మానున్ ॥ ౧౬

తా॥ పుండ్లను గాకులు పొడువకుండా యీగలు ముసరకుండ తనకు దానై నాకికొనకుండా పసరమును గాపాడిన పుండ్లు వేగమే మానగలవు.

౫౫ వగర్పునకు

చ॥ తనువగరమ్యొనేని బసి । తాపమునంబడు నెండలోని నే
పనికిని నిల్వనోపదతి । భారము దాల్పదు పక్కలెత్తుచున్
అనిశము నూదితొట్రుపడు । సంకిలియూర్పులుచక్కగామియున్
అనుగును వెండ నైజముల । కాదిగుణంబులు మాని యేమయున్ ॥

తా॥ వగర్పుగల పశువు ఎండలో నిల్వజాలకుండును భారము మోయజాలదు. ఊపిరి తిరుగకుండును తొట్రుపడుచుండును.

తా॥ నరములు తెగినచో నీలిగుంప తిప్పతీగ గుప్పెనవేరు పట్ట యొక్క చర్మము వీనిని రసమును పుట్టమట్టితో బూసిన సద్దుకొని నరములు బాగగును.

### 71 కాలుకుంటునకు చికిత్స

గీ॥ కుంటు తెంపులు తగిలి । గోపదేల్చసికిని
కొందిజిల్లెడునుమ । కొనలు విరచి,
ముక్కు కొనలలోన । కెక్కించి యుండిన
కుంటితెవులుపోయి । కూర్మి నెసగు ॥ ౬౫

తా॥ జిల్లెడుపువ్వుల చిగుళ్ళు విరచి ముక్కులందు దూర్చిన కుంటుట పోవును.

### 72 గాలి తగులకుండుటకు

కం॥ తైలంబు కోదరివాన్నము
మాలిమితో నేడుమార్లు । మంత్రించియుగో
జాలంబున కును బెట్టిన
నాలిక గాలంటదందు । రార్యజనంబుల్ ॥ ౬౬

తా॥ గాలితగులకుండుటకు, నూనె, అరికయన్నము వీనిని "శ్లో॥ ఘంటాకర్ణం మహాఘోరం । సర్వవ్యాధి భయంకరం । ఖగరోగ వినాశాయ । రక్షరక్ష మహాబలం" యీ మంత్రమును నేడుమార్లు పఠించుచు బెట్టిన నివారణ మగును.

### 73 మెత్తకాలునకు చికిత్స

క॥ కరకపొడి, కొత్తసున్నము
మరిపులి ఖండ బుతోడ । మర్దించియు గో

